# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 26 అక్టోబర్, 2021.**

## బద్వేలు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించండి.

**– సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు**

దేశానికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపిని బద్వేలు ఉప ఎన్నికల్లో ఓడించమని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ప్రత్యేకహోదా నిరాకరణ, విభజన చట్టం అమలులో, రాష్ట్రానికి నిధులు విడుదలలో మొండి చెయ్యి చూపడం, పోలవరం నిధులు నిరాకరించడం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణతో బాటు ప్రభుత్వ రంగంలోని అన్ని పరిశ్రమలు ప్రైవేటీకరించడానికి లేదా మోనటైజేషన్ చేయడానికి పూనుకోవడం పూర్తి ప్రజా వ్యతిరేక విధానాలు. వెనుకబడ్డ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వకుండా మొండిచెయ్యి చూపించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి ఎగనామం పెట్టారు. ఆ విధంగా రాయలసీమ ప్రాంత అభివృద్ధికి అవరోధంగా బిజెపి వ్యవహరిస్తున్నది. పైగా ప్రజల్లో మతం పేరుతో విభేదాలు సృష్టించి చీలికలు తేవాలని కుట్రలు పన్నుతున్నది. రైతు వ్యతిరేక చట్టాలు, విద్యుత్ ప్రైవేటీకరణ సవరణ చట్టాలు, అటవీ చట్టాల సవరణలు ప్రజల ప్రయోజనాలకు హాని కలిగిస్తున్నాయి. పెట్రో ఉత్పత్తుల ధరలను రోజు రోజుకూ పెంచుతూ ప్రజల మీద మోయలేనంత భారాలను వేస్తోంది. ఈ తరుణంలో వచ్చిన ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించమని ప్రజలకు సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తోంది.

**(వి.శ్రీనివాసరావు)**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి